# బ్లెస్డ్ విత్ సన్

"సీతా బ్లెసడ్ విత్ సన్. బోత్ ఆర్ సేఫ్"

టెలిగ్రాం వచ్చింది రామారావుకి–

అందుకున్న డిస్పాచ్ క్లర్క్ ద్వారా సమాచారం అందరికీ అందేసింది. 'పార్టీ పార్టీ' అంటూ రామారావు బల్లను చుట్టేసారు.

విషయం అర్థమవని రామారావు టెలిగ్రాం కాయితం తీసుకున్నాడు.

బుర్ర పైకెత్తిన అతని మొహంలో కత్తివేటుకు నెత్తురు చుక్కలేదు. రెండు కళ్ళూ వర్షించబోయే మేఘాలయిపోయాయి.

బిత్తరపోయారు కొలీగ్స్.

రామారావు గబగబా టాయిలెట్స్ వేపు నడిచాడు.

అయిదు నిమషాల తర్వాత తిరిగి వచ్చాడు. అంతా వాళ్ళ వాళ్ళ సీట్లకు వెళ్ళిపోయారు. ముహంకడుక్కుని తలదువ్వుకుని రుమాలు మడతల్లోని పౌడర్‌ను కాస్త అద్దుకుని మరి వచ్చాడు. అన్ని చేసినా అతని మొహంలోకి కళ తిరిగిరాలేదు.

గురువుల్ని పిలిచి స్వీట్స్‌కి, టీలకి డబ్బులు యిచ్చి పంపాడు.

మిఠాయి తీసుకుంటూ అభినందించిన ఆఫీసరు–

"సెలవు ఎప్పట్నుంచి కావాలోయ్ రామారావ్?"

"ఉత్తరం రావాలి సార్! వచ్చాక అప్లయ్ చేస్తాను....."

"లీవ్‌లెటర్ తర్వాత యివ్వొచ్చులే! సరాసరి పరుగెత్తి నర్సరిలో సీటుకి 'డొనేషన్ కట్టేసిరా!" జోకీకి బలవంతంగా నవ్వాడు రామారావు.

రఘూ మురళీ గుర్నాథం అప్పటికే రామారావు ప్రవర్తన గురించి విన్నారు. మిఠాయిలు అందుకుంటూ రామారావు ముహాన్ని పరిశీలించారు. వాళ్ళ చూపుల్ని తప్పించుకుంటూ అక్కడి నుంచి కదిలాడు రామారావు.

గురూ! బయట వెయిట్ చేస్తాం! మమ్మల్ని కలవకుండా వెళ్ళిపోక" మురళి అన్నాడు.

5 పిఎమ్.

రామారావు ఎంతకి రాలేదు. ముగ్గురూ అతని సెక్షన్‌లోకి నడిచారు. కిటికీ రెక్కలను మూస్తున్న చప్రాసీ! ఫైళ్ళ దొంతర్ల మధ్య నిర్జనంగా ఉంది ఆఫీస్!

తన సీట్లోనే ఉన్నాడు రామారావు.

మురళి ముందుగా అతన్ని చేరుకున్నాడు. భుజం మీద పడ్డ చేతికి ఉలిక్కిపడ్డాడు రామారావు. కంగారుగా చేతిలో పర్సు మూసేసి జేబులోకి తోసేసాడు.

అప్పటికే అందులో ఫోటో మురళి కంట పడింది.

"ఏం జరిగింది రావ్! ఎందుకలా ఉన్నావూ?"


జవాబు లేదు. రామారావుతో బాటు అంతా బయటకు నడిచారు. నగరం వేలగొంతులతో అరుస్తూ లక్షకాళ్ళతో పరుగెడుతోంది.

రక రకాలుగా ప్రశ్నించి విసుగెత్తిన మిత్రులు మౌనం వహించారు.

సడన్‌గా రామారావే అన్నాడు- "అన్నట్టు గురూ! పిల్లలు పుట్టినపుడు మందు పోయించారుగా 'మీరంతా...."

"యిప్పుడా వూసు ఎవడెత్తాడో ...." రఘు.

"మీరడగాలేంటి? నా సంతోషం. నేనే యిచ్చుకుంటున్నా. వేణూ సంగతి చూడండి."




ఎవరూ ఉత్సాహం చూపించలేదు. రామారావు బలవంతంమీద 'సరే' అన్నారు. పోతే- వేణూ? ఇది వాళ్ళకి నిత్య సమస్య! వాళ్ళందరివీ ఒంటి గది కాపురాలే! ప్రస్తుతం భార్యలంతా యిక్కడే ఉన్నారు. రామారావు ఒంటరిగానే ఉన్నా అతని ఇంటి యజమాని భార్యకన్నా ఎక్కువ! రాత్రి తొమ్మిదయితేచాలు-ఆయన 'అద్దె వాళ్ళ వాటాల్లో పంటిపిల్ల ఏడిచినా ఉగ్రనారసింహుడయిపోతాడు.

దానాదీనా గురునాథం అన్నాడు.

ఎప్పటికప్పుడు చెబ్దామనుకుంటాను - మన వేణూ సమస్యకి శాశ్వత పరిష్కారం దొరికిందిగానీ"

"ఏందిరా ఆ నసుగుడో? చెప్పేదేదో చెప్పిసావరాదా? ఇరవై రూపాయల డిఫెన్సు రమ్ముకి నలభై రూపాయల హోటలు గది మాత్రం కుదర్దో!" రఘు.

"కొండ(లావని.... ఎక్స్ సర్వీసులే! పిల్లా పీచూ లేదు! తనూ పెళ్ళామే! గురు డెప్పుడూ అన్‌మిదే! ముసలావిడ మహా మంచిది! అరేంజ్‌మెంట్సన్నీ చేసిపెడుతుంది.....! ఆయనకి కంపెనీ గావాలి!"

"యిక్కడిప్పుడాంకి ఖింత నసుగుడేందిరా....?"

"తగ్గూ గురూ! కథ అక్కడితో అయిపోలేదు! గురుడు స్కీమ్ రోలర్! నినంతా తనే డామినేట్ చేసేస్తాడు.... మన మందు మన్ని తాగనీడు.... మన సావు మన్ని సావనీడు...."

"అధ్వాన్నయిపోవాలి బిడరూ! తాగటానికి సోటిచ్చినాడు తండ్రితో సమానం...."

"షటప్!"

రామారావు అరుపుకి ముగ్గురూ నిశ్శబ్దులయిపోయారు. ఫుట్‌పాత్‌మీద నలుగురైదుగురు ఆగి , తనని గమనించేసరికి రామారావు గాభరా పడుతూ..... అయామ్‌సారీ! అయామ్ సారీ రఘూ!" నడక అందుకున్నాడు. ఘూ తేరుకున్న మురళి రెండంగల్లో అతన్ని సమీపించి-

"ఇట్సాల్‌రైట్! మనలో మనకేంటి? ఎందుకిలా అయిపోతున్నావ్?"

రామారావు అతని మాటలకు అడ్డుపడుతూ-

"నేనేం చెప్పలేను!.... నన్ను మన్నించండి! డ్రింక్ అయాక పడుకోటానికి చోటుంటుంది అంటే..... ఓక్కడయినా నాకు అభ్యంతరం లేదు. ఏదైనా హొటల్లో రూమ్ చూడండి! అయామ్ ప్రిపేర్డ్! ఏమయినా.... ఈరోజు నాకు మందు కావాలి...."

విడిపోయేముందు ఏడు గంటలకు ఎక్కడ కలవాలో చెప్పాడు గురునాథం!

సన్నంగా పొడుగ్గా ఉన్నాడు కొండ(లావు. అయినా ఒకప్పుడు బలమైన మనిషిలా అవుపిస్తాడు అరవై ఏడేళ్ళ వాడిలా ఉండడు.

గ్లాసుల్లో నింపుతూ అన్నాడు కొండ(లావు—

"అయితే.... రామారావుకి కొడుకు పుట్టాడంటారు! యింకేం....? యీ రోజంతా అతనిదే! ఓయ్ యింటావిడా! నీకు మనవడుట్టేట్ట!పకోడీల్లో మరికాసిన్నిబీడి పలుకులు తగ్గించు..." అంటూ అదావుడి చేసాడు.

అప్పటికి రామారావుతన మూడ్సని కొంత స్వాధీన పరుచుకున్నాడు.కొద్దిగా సిగ్గుపడుతూ "మీరుపెద్దవాళ్ళు! మీలాంటి వాళ్ళతో యిలా కూచోడం...."

కొండ(లావు బిగ్గరగా నవ్వుతూ అతని భుజంమీద చరిచాడు.

"నువ్వెక్కడి మందు తీసుకోటం తప్పనుకుంటున్నావా...?"

"అహహ....అదికాద్సార్...."

"చూడు బాబూ! యిది పుచ్చుకోటం తప్పయితే చిన్నాళ్ళతో తీసుకున్నా తప్పే పెద్దాళ్ళతో తీసుకున్నా తప్పే!అసలు తప్పు అనుకునేది చెయ్యరాదు. చేసేది తప్పు అనుకోరాదు. ప్రపంచం పట్ల హిపో క్రటిక్‌జౌట్‌లుక్ ఉండకూడదు.

"మీరు.... పెద్దవారు...."మళ్ళీ నసిగాడు.

# బ్లెస్డ్ విత్ సన్

"ఏంటిదై —పెద్దరికం? అనుభవాన్ని పంచు కోడమే పెద్దరికం! నాకొడుకులతో నేను , లైంగిక విషయాలు కూడా మాట్లాడతాను..."

"వాడంతేలెండిసార్...కుర్రాడు..."తెలిషి తక్కువగా సర్దబోయాడుగుర్నాథం.

"నాకు తెల్సులేవో ముసిలాడా!" బిగ్గరగా నవ్వుతూ గ్లాసులు అందించి "—ఛీర్స్!ఫర్‌ది హెల్త్ ఆఫ్ రామారావ్స్ సన్!"అన్నాడుకొం డ(లావు.

పెద్దావిడ జీడిపప్పు పకోడీ ప్లేట్లు తెచ్చేసరికి మొదటి రౌండ్ అయిపోయింది. రామారావు వేగంగా తీసుకోడాన్ని గమనిస్తున్న మురళి తనూ ఫాస్టవ్వ కూడదనుకున్నాడు.

గుర్నాథం మాటలు వాస్తవమే! కొండ(లావు ఎవ్వరికీ చోటివ్వడం లేదు. రఘూకి మందు ముఖ్యంగాని మాటలు కాదు. గుర్నాథానికి తనే నేతృత్వం వహించాలని ఉంటుంది. ఆ పని ముసిలాయన చెయ్యడం అతనికే ఇబ్బందిగా ఉంది. తాగిందంతా తన్నుకు బయటకు వచ్చేస్తున్నట్టని పిస్తోంది - నీ బొంద నీకేం తెలుసాయ్!- అనే ముసిలాయన ధోరణికి-! రామారావుకి మురళికి ముసిలాయన అధికంగా మాట్లాడుతున్నా అర్థ రహితంగా మాట్లాడుతున్నట్టు లేదు.

అందరూ 'మూడు' మొదలెడుతూండగానే రామారావు నాలుగు 'రా'గానే ముగించేసాడు. లేచి నిలబడ్డాడు.

"కొండ(లావుగారూ! మీరు నా తండ్రయితే ఎంత బాగుండేది...."

మనిషి కొద్దిగా తూలుతున్నాడు. గభాలున వంగి కొండ(లావు కాళ్ళు చుట్టేసాడు..... అతను భుజాలు పట్టుకుని లేపబోతె-

"దొంట్చచ్మీ....!" గట్టిగా కాళ్ళు పట్టేసి కళ్ళు మూసేసాడు.

"ఏం జరిగింది రామారావ్?" మురళి లేచి భుజంమీద చెయ్యేసాడు.

"షటప్! నోరెత్తారా వాయించగల్ను! లెట్ మి టాక్! క్షమించండి సార్! మిమ్మల్నికాదు నేను. షటప్..... అంటు!"

ఊగిపోతూ లేచి నించుని...." నాన్నగారూ!జీవితమంతా నాకు దారి చూపనక్కర్లేదు.... ఇప్పుడు చూపించండి."

తన కుర్చీలో కూర్చున్నాడు.

అతనికి ప్రపంచం తిరుగుతున్నట్టుంది. విశాలంగా ఉన్న గది చిన్నదైపోయింది. భరించరాని దుఃఖాన్ని మూపుమీద మోసుకుని పరుగెత్తి అలసిపోయిన గుర్రాల డెక్కల చప్పుడులా వస్తున్నాయి మాటలు-

"నేను హంతకుణ్ణి! పాపాత్ముణ్ణి! ఈరోజు కాపోతే రేపు..... రేపు కాపోతే ఎల్లుండి.... యిక్కడ కాపోతే అక్కడ..... అక్కడ కాపోతే యిక్కడైనా (గుండెలమీద కొట్టుకుంటూ) నేను నిజం ఒప్పుకోక తప్పదు! నా నేరానికి నాకు శిక్ష తప్పదు! నాకు పుట్టిన కొడుకే నన్ను శిక్షిస్తాడు! అయినాసరే.... నేను ఆయన్ని ద్వేషిస్తాను..... ద్వేషం నా రక్తంలో జీర్ణించుకుపోయింది.... డ్రగ్ ఎడిక్ట్ డ్రగ్ లేకుండా నడవలేనట్టే నేను ఈ ద్వేషాన్ని నిత్యమూ సేవించ కుండా జీవించలేనండి కొండ(లావు నాన్నగారూ!"

రెండు చేతులూ ఒడాన్నో ఒకటి కొట్టుకుంటూ జుట్టు పీక్కుంటూంటే మురళి లేచి ఆపబోయాడు. కొండ(లావు సైగతో వారించాడు.

"యస్! నేను చెప్పేస్తాను! మీరే నా జడ్జి! నా ద్వేషం తప్పా? నే చేసింది హత్యే కావచ్చు! చంపింది చంపాల్సినంత కర్కోటకుణ్ణేనని మీరు తీర్పివ్వాలి...."

ఆరోజు నాకు బాగా గుర్తు-

ఏడాది వయసు పెంచి నన్ను బళ్ళో వేసాడు మా నాన్న. ఆటలపరీడు. నేను కింద పడ్డాను. బట్టలనిండా దుమ్ము. మోచేతిమించి రక్తం. ఉక్రోషంతో లేచాను. నన్ను తోసినవాడు ఫెల్లు పట్టుకున్నాను. వాడు విదిలించుకున్నాడు. చొక్కా చిరిగిపోయింది. వాడు పరుగెత్తాడు. చీకటి పడేదాకా ఆకలేసేదాకా నేను యింటికి వెళ్ళలేదు.

రోజూ లెక్క ప్రకారం పదయిదాకా నాన్న రాడు. అప్పుడు నేను పుస్తకాలు మూసి సంచిలో పెడతాను. నన్ను నాలుగ్గంటలకు లేపుతాడు. పలకా పుస్తకం ముందెట్టుకుని జోగుతాను. వచ్చి తడతడా వాయిస్తాడు - అలాటి నాన్న యింకా రాడులే అనుకున్నాను. యింటి ముహం పట్టాను. అమ్మ కొట్టదు. కొట్టేట్టు అరుస్తుందంతే!

వీధి వరండాలోంచి చూసాను. చెల్లి ఉయ్యాలలో నిద్రోతోంది.

/దొంగలా అడుగులో అడుగులేసుకుంటూ /నడిచాను. పడక్కుర్చీలో నాన్న!

ఆరేయ్ రామూ!"

వణుకొస్తోంది. బొమ్మలా వెళ్ళి ముందు నించున్నాను.

"సన్యాసమ్మ కొడుకు చొక్కా చించేసావు!"

నోట మాట లేదు. తల కూడా కదలటం లేదు.

"పలకాపుల్లా పట్రా!"

సెకన్లో తెచ్చాను.

"అక్షరాలన్నీ రాయి!"

రాసేస్తున్నాను. భయంతో పరుగులు పెట్టుకుంటూ జ్ఞాపకంలోంచి పుల్ల ద్వారా పలకమీద పాగు పడుతున్నాయి అక్షరాలు.

"అయిందా?"

బుర్ర "ఊపాలనే" ఉంది. ఊగటంలేదు. కళ్ళు కదపాలనే ఉంది. కదలటం లేదు.

"యిలాతే!"

పలక ఆయన చేతిలో ఉంది. ఆయన చూపులు అక్షరాలమీద ఉన్నాయి. కింద ఉంచాడు. లేచాడు. నించున్నాడు. బనీను జేబులోంచి చుట్ట తీసాడు. నోట్లో పెట్టాడు. పెట్టె తీసాడు. పుల్ల గీసాడు. రెండు దమ్ములు పీల్చాడు. లావాటి చుట్ట భగభగా మండుతోంది. ప్రపంచమంతా ఆ మంటే!భగభగా....!

"ఋ" ఎలా రాయాల్రా?"

ఖాళీ పలక నా ముందు ది. దానిమీద పుల్ల వజవజా ఫణుకుతోంది.

ఇప్పటికీ ఎప్పటికీ 'ఋ'కి ఎన్ని కొమ్ములివ్వాలో నాకు తెలీదు. ఆ క్షణంలో ఎన్నిచ్చానో నాకు తెలీదు.

"అలు అలూలు రాయరా–"

అవ్వి తెలుగు భాషలో ఎందుకు ఎవరు పెట్టారో నాకు తెలీదు. వాళ్ళకి నామీద ఏదో అకారణ వైరం ఉండి తీరాలి.

పలకని అందుకుని పచార్లు మొదలెట్టాడు. చివరకి దాన్ని టేబిల్‌మీద ఉంచాడు. మరోమారు చుట్ట పీల్చి నాదగ్గరకు వచ్చాడు.

"తెలుగు బాషకి వర్ణాలు ఏభయ్యారు. నువ్వు స్కూల్లో చేరి సరిగ్గాయీరోజుకి యాభయ్యారు. నీకు మూడు అక్షరాలు రాలేదు–" అంటూ ఆగి–

"నువ్వు సన్యాసమ్మ కొడుకుని కొట్టావనుకో! వాడు నిన్ను కొడతాడు!కరిచావనుకో–కరుస్తాడు! గిల్లుతావనుకో- గుచ్చేస్తాడు!చొక్కా చించావనుకో- వాడూ నీ చొక్కా చించుతాడు!వాడి చొక్కాకి డబ్బులిచ్చేస్తాను! నీకు కుట్టిస్తాను!అందుకు డబ్బులు చాలకపోతే మరిన్ని పద్యాలు రాస్తాను! రాత్రిం బవళ్ళు పని చేస్తాను! కానీ–

రోజుకి ఓ అక్షరం చొప్పున కనీసం ఓ అక్షరం చొప్పునైనా యీపాటికి నువ్వు నేర్చి ఉండాల్సింది - నీకు మూడు అక్షరాలు రాలేదు - మూ.. ..డు..."

నా ఎడమ చేయి తన చేతిలోకి తీసుకున్నాడు. అది కర్కశంగా ఉంది. అయినా వదులుగానే పట్టుకుంది. చేతిని వెనక్కి తిప్పాడు.

"సరిగ్గా మూడు గంటలలో ఆ మూడు అక్షరాలూ రాసిస్తే సరే! లేకపోతే కుడి చేతిమీద కూడా యిలాగే-"

అమ్మా!

అమ్మా! అమ్మా!!!

రెండు చేతులూ జాచి రామారావు చూపిస్తూ అరిచాడు.

"చూడండి! కొండల్రావుగారూ! బాగా చూడండి! యివి యివి నా అయిదో ఏట మా నాన్న యిచ్చిన కానుకలు!"

రెండు చేతులమీదా కాలిన మచ్చలు!!

## 4

భయానకమయిన నిశ్శబ్దం!

ఫాను చప్పుడు ఆ నిశ్శబ్దానికి అండర్‌లైన్ చేస్తోంది! ముసిలావిడ రామారావు అరుపులికి లోపల్నుంచి వచ్చి ఓ కుర్చీలో కాస్త దూరంగా కూర్చుంది.

"అలా పడింది ద్వేషానికి బీజం నాలో!

"అల్లరి చెయ్యటం వాడి హక్కే! నేను ఒప్పుకుంటున్నాను. నేర్చుకోటం వాడి బాధ్యత! అది వాడు గుర్తించాలి! వాడు గుర్తించక పోతే గుర్తుంచుకునేట్టు నేను చేస్తాను!చేసి తీరతాను!"

అంటూ మా అమ్మ తండ్రితో స్పష్టం చేశాడు మా నాన్న!

ఇది నా తొమ్మిదో ఏట!

స్కూల్లో ఫస్ట్ మార్క్ రావాలి! ఇది ఆయన నిర్దేశించిన లక్ష్యం!

నా అదృష్టంకొద్దీ అది దుంపల బడి! మేకల మందల్లాంటి పిల్లలు! హాజరుకి పేర్లు చదవటానికే టీచర్లకి సమయం సరిపోయేది! సగానికిపైగా పిల్లలకి ఒంటిమీద గుడ్డలు ఉండేవికావు. పెద్ద పొట్టలు - ఈనుబుల్లల్లాంటి కాళ్ళు - గుళ్ళతో కొంతమంది అస్తమానూ ఏడుస్తుండే వాళ్ళు! చింపిరిజుట్లుల్తో ఆడపిల్లలు పేలు తీసుకునే-వాళ్ళు! సగం క్లాసుకయినా సరిపోయేవికావు నేల బల్లలు! బట్టలు వేసుకునేవాళ్ళు బల్లలమీదా లేనివాళ్ళని నేలమీదా కూర్చోబెట్టేవాళ్ళు! అలాంటి-చోట ఏ వృక్షమూ లేనిచోట మహా వృక్షంలా ఉండే-వాడిని! నా రోజు బాగోలేదు- కొత్తగా బదిలీ అయివచ్చిన మాస్టారికి డ్రాయింగ్ వచ్చు!

మన చుట్టూ ఉండే రంగుల్ని, పిట్టల వంపుల్ని, చెట్ల గుంపుల్ని, రోజుకి ఓ వేషం కట్టే చంద్రుణ్ణి, కొండల్ని - మన ఎదురుగా ఉండే చిన్నారి తెల్ల కాగితంపైకి లాక్కొచ్చి బందీ చేయటంలో ఎంత గమ్మత్తు! ఎంత తమాషా! ఎంత అద్భుతం!!

మా తాతగారు వచ్చినప్పుడు నా పిచ్చి బొమ్మల్ని తెగ మెచ్చుకున్నారు!" అది విన్న అమ్మ ఎందుకూ కొరగాని కొడుకు ఎంతో గొప్పవాడని తెల్సినట్టు పొంగిపోయింది! అప్పటికప్పుడు రంగుల పెట్టె కొని యిచ్చారు.

దాన్ని చూసాక మా నాన్న పెదాలు బిగించాడు. వణికిపోతూనే అమ్మ నన్ను దగ్గరకి తీసుకుంది.

"మీ రిచ్చారా వాడికాపెట్టె?"

"తప్పేముంది....?"

"పెద్దవాళ్ళు దన్నిచ్చి పిల్లలకి అల్లరి మప్పుతారన్నమాట-"

"ఇందులో అల్లరేముంది-? సరదా-"

"చదువు-తిండి పెట్టే చదువు తప్ప-మరేదయినాసరే- దానికి భంగం కలిగించేది అల్లరే. ముమ్మాటికీ అల్లరే!"

"పోనీ-అల్లరే అనుకుందాం! పిల్లలు చెయ్యక పోతే నువ్వూ నేనూ చేస్తామా?"

కొంతసేపటిదాకా మాట్లాడలేదు నాన్న!

మాట్లాడినంతసేపూ నాకు కొంత నయమే! మాట్లాడుతూ మధ్యలో ఆపాడా..... నాకు పాంటు తడిసిపోవాల్సిందే! నిద్రలో తడిసిపోయే అలవాటు యీమధ్యవరకూ ఉండేది నాకు.

"సరే! వాడు అల్లరి చెయ్యొచ్చు! కాని వాడికి ఈఏడు కూడా స్కూల్లో ఫస్ట్ మార్క్ రావాలి! వచ్చి తీరాలి!"-"


బదిలీ అయివచ్చిన మాష్టారి అబ్బాయి నిస్సందేహంగా నాకన్నా తెలివైనవాడు! పైగా కొన్నాళ్ళు కాన్వెంట్‌లో చదివాడు. వాక్యాలను వాక్యాలుగా గుర్తుంచుకొని వెలువరించటమే నాకు చేతనయితే- వాక్య నిర్మాణం కూడా వాడికి అప్పటికే చేతనయింది. నాకన్నా వాడికి మొత్తంమీద అయిదు మార్కులు ఎక్కువ వచ్చాయి.

స్కూల్లో మార్కులు తెలుసుకున్నాక నేను అటునుంచి అటే మా తాతగారి ఊరు బస్సు ఎక్కేసాను. ఆ రాత్రి తొమ్మిదికి ఆఖరు బస్సులో దిగాడు మా నాన్న. నిద్రలోంచి లేచి కూర్చున్నాను.

"పిల్లల హక్కు అల్లరి అని మీరు వాదించారు. అమలు చేసారు. పన్నెండు గంటలకు మీ యింటికి వచ్చిన కుర్రాణ్ణి తిరిగి తీసుకొచ్చి నాకు అప్పజెప్పటం మీ బాధ్యత. దాన్ని మీరు గుర్తించ లేదు. ఆ క్షణంలోనే మీకూ నాకూ బంధుత్వం తెగిపోయింది. మీ గడప యికపై నేను మెట్టను! మీరు నా గడప మెట్టినా భార్యతో మాట్లాడితే- అది తిరిగి మీ కూతురు అయిపోతుంది!పదరా రామూ!"

నన్ను తీసుకు ఎనిమిది మైళ్ళు నడిచాడు! నేను నడవలేకపోతే భజంమీద ఉంచుకుని మోసాడు. లారీ పట్టుకుని రాత్రి రెండయిసరికి ఇంటికి చేరాం!

"రోజు రోజుకి పోటీ పెరిగిపోతోంది. మెడిసన్‌కి, ఇంజనీరింగ్‌కి ఆఖరుకి పాలిటెక్నిక్, ఐ.టి.ఐ. కి లక్షలక్షల మంది నీలాంటి కుర్రాళ్ళ పోటీ! అక్షరం ముక్క వస్తే బ్రతికేయొచ్చనే రోజులు పోయాయి.



ఫస్ట్‌లో ఉండకపోతే బతుకులేదు కల్లర్ ఇన్స్టింక్ట్‌తో పెరగాలి నీలో కల్లర్ ఇన్స్టింక్ట్ లేకపోతే నువ్వు బ్రతకలేవు. నీకు అల్లరిమిన్నంది మనసు మళ్లాలి. అన్నిటికి యిదొక్కటే మార్గం "

చొక్కా ఎత్తి వీపు చూపించాడు రామారావు.

"మా తాతగారు పోయినప్పుడు అమ్మను పక్షణ పట్టనలేదు నాన్న.

అలా నాలో ద్వేషం మొక్కయింది.

ఫయినల్‌లో మార్కులతో ఎలాగూ కూడా సీటు సంపాదించుకోలేనప్పుడు యిచ్చిన ట్రీట్‌మెంట్‌తో ఆ ద్వేషం మహా వృక్షమయింది

చివరికి నేను సైన్స్‌లో డిగ్రీ తీసుకున్నాను

5

ఇంటర్వ్యూకి హైదరాబాదు వెళ్లాలి. జీవితంలో తొలి ఇంటర్వ్యూ, మొట్ట మొదటి సారిగా ఒంటరి ప్రయాణం. ఆ రాత్రి నాన్న పిలిచాడు.

"రేపు నువ్వు ట్రెయిన్ ఎక్కుతున్నావ్.. ."

"అవునండి!" తల ఎత్తకుండానే అన్నాను.

"ట్రైన్ దిగుతావు. ఇంటర్వ్యూకి వెళ్ళేలోపున నువ్వు చేసే పనులు రెండే! ఒకటి చదువు ... రెండు చదువు.....! కసి.... కిల్లర్ ఇన్స్టింక్ట్‌తో చదవాలి. సెలక్టయి తీరాలి. రాజ్యం వీరభోజ్యం...."

పందెం కోడిని దువ్వుతున్నాడు నాన్న.

ట్రైన్ ప్లాట్‌ఫారంని విడిచిపెట్టేవరకూ ఒకటే మంత్రం.... సెలక్టయి తీరాలి..... చదవాలి.

## బ్లెస్‌డ్ విత్ సన్

మహానగరంలో కాలు పెట్టాను.

మరో లోకంలోకి అడుగుపెట్టాను! అతి విలువయిన సాయంకాలం యిది! నాకు కావల్సింది హాయిగా తినొచ్చు! చూడాలనుకున్నది నిర్భయంగా చూడొచ్చు!

హోటల్లో రూమ్ తలుపులు బిగించాను

నన్ను ఖైదు చేసిన సెల్‌కి ఎటునుంచో ఓ కాస్తంత వెలుతురు వచ్చే కంత పడినట్టుంది. మంచంమీద మెత్తటి పరుపుమీద దొర్లెయ్యాలని...... గెంతులు వెయ్యాలని .. కేకలు పెట్టాలని ... ఎదురొచ్చిన ప్రతి వాడిమీదకూ ఎగురు ఎగిరి ఎముర్రొమ్ముమీద తన్నెయ్యాలని

టవల్ తీసుకుని బాత్రూంలోకి నడిచాను.

అద్దం! అద్దంలో రామారావు! లుంగి రామారావు! గుండెలమీద వీపుమీద వెంట్రుకల రామారావు! కండల రామారావు! పుష్టిగా భుజాలతో రామారావు!

"ఎవరో నా ప్రతి వెంట్రుకా పట్టి లాగుతున్నారు.

ఆకలిగా ఉంది. రాత్రి 12 అయింది. టవలూ లుంగి అలాగే ఉన్నాయి. అప్పటిదాకా జనరల్ నాలెడ్జ్ బుక్కు బట్టీ వేస్తున్నానా....??? ఎందుకూ.....? ఎవరు నన్నిలా శాసిస్తున్నారూ.....? బంధిస్తున్నారూ.....? తిండి తినకుండా..... ఏంటిది?

చేతిలో పుస్తకం గిరాటేసాను

అది నా చేతి నుంచి దూరం కాదు అతుక్కుపోయి వుంది దాన్ని తోసేశాక నాకు ఏమీ మిళ్ళు చూస్తున్నాను

తెల్లారింది.

రాత్రంతా మెలకువగా ఉన్నా భోజనం లేకున్నా బడలిక లేదు! జీవితం అంతా సంకెళ్ళలో ఉన్న మనిషికి సంకెళ్ళు విప్పి వదిలేస్తే... కమ్మరి దగ్గరకుపోయి వాటిని చేయించుకుని, వేయించు కుని నిద్రపోయి లేచినంత హాయిగా ఉంది.

నా అదృష్టం!

నా ప్రమేయం ఉందో! లేదో!! నేను సెలక్టయాను. కావాలంటే మర్నాడే జాయినవచ్చు-అన్నారు.

పోస్టాఫీసుకు పరుగెత్తాను! "సెలక్టెడ్" అంటూ నాన్న చెప్పినట్టు టెలిగ్రాం యిచ్చాను.

రూమ్‌కి చేరుకున్నాను తలుపులు మూసు కున్నాను.

మంచంమీద వాలిపోయాను. జీవితమంతా తిండి తిననంత నిస్సత్తువ! పడని పదార్థంతో ఎక్కించిన మందంతా బయటకు వచ్చినట్టు దుఃఖం! నే చదూకున్నది నా చదువు కాదు! ఇంటర్వ్యూను ఫేస్ చేసింది నేను కాదు. సెలక్టయింది నేను కాదు! నేను నేనుకాదు! జీవితంలో యింక నేను,నేనయి అవకాశం లేదు!

కళ్ళు తెరిచేసరికి గదంతా చీకటి!

లైట్! బాత్రూం అద్దం ముందు నేను! అద్దంలో నాన్న చెయ్యి బైటకు వచ్చి "శహభాష్, మైడియర్


**Tourist Services in North India**

మా స్వంత డీలక్స్/సూపర్ డీలక్స్ (Video) బస్సులు ఉత్తర భారతదేశమందలి ముఖ్యమైన చారిత్రాత్మక ప్రాంతములు మరియు పుణ్యక్షేత్రములకు ఢిల్లీ నగరం, తాజ్‌మహల్, మధుర, బృందావన్, ముస్సోరి, బదరీనాథ్, కేదార్‌నాథ్, హరిద్వార్, జైపూర్. సిమ్లా, కాశ్మీర్, శ్రీనగర్, గుల్మార్గ్, పహల్‌గామ్, అమృతసర్, ఖాట్‌కాడామ్ మరియు చండీఘర్ - నిర్ణీత రోజులలో ఢిల్లీనుండి బయలుదేరును.

Available 27,35,50 Seater Super Delux Video Coaches on Contract for Groups. Our receipts are approved for LFC/LTC.

అధునాతన సౌకర్యములతో తెలుగువారిచే ప్రప్రథమముగా నడుపబడుచున్న భోజన ఫలహారశాల మరియు విశ్రాంతిగృహమైన హోటల్ సదరన్ (మా అనుబంధ సంస్థ)లో మీరు ఢిల్లీలో ఉన్నప్పుడు బస చేయవచ్చును.

**80 Rooms With Attached Bath & Toilets, Halls For Groups. Color T.V. & Lift With Moderate Tariff**

వివరములకు:

**SOUTHERN TRAVELS (Regd)**

**Winners of Transworld Gold Medal**

(ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ)

**Arya Samaj Road, Karolbagh, NEW DELHI - 110 005**

Phone : 5722210 (6 lines)

Madras Office Ph : 31553.

SUVARNA



# మూలశంకకు

త్వరగా

నమ్మకమైన

# హెడన్సా


విలేపనముతో

చికిత్సను పొందండి

- శస్త్రచికిత్స

అవసరములేదు!






కిల్లర్!" అంటూ భుజం తడుతోంది!

నోరు తెరిచాను! వికృతంగా పొడుచుకొచ్చినట్టు నాన్న పళ్ళు! చేత్తో అద్దం చెరిపేసాను! నా కళ్ళు! నా కళ్ళు! మానవ సహజమ్మైన ఆలోచనలులేని క్రూరమ్మైన జంతువుల కళ్ళు! ఆ క్రూరత్వం విపరీతమైన భయం నుంచి పుట్టినది! సృష్టిలో ఏ జంతువూ చంపాలని చంపదుట! తను చచ్చిపోతానేమోననే చంపుతుందట! డెస్పరేషన్ లీడ్స్ టు కిల్లింగ్!

సర్కస్ జంతువుకి పారిపోయే అవకాశం ఒకే ఒకమారే వసుంది!

ఇంతకాలం నన్ను ఆదేశించిన నాన్న ముందు నేను నోరు విప్పలేదు! ఇప్పుడీ మెదడుతో నేను వాదించను! అది చేయాలనుకున్నది చేసెయ్యని! నేను నోరు విప్పను!

క్షణాలలో బట్టలు తగిలించుకున్నాను. పోస్టాఫీస్‌లో ఉన్నాను

టెలిగ్రాం ఫారంనాన్న శరీరంలా కనిపిస్తోంది చేతిలో పెన్ను కత్తిలా ఉంది ఒక్కో అక్షరమూ అతన్ని చీల్చేయటానికి ఉతుకుతోంది నా విడుదల జెండా రెపరెపల్లా ఉన్నాయి అక్షరాలు!

"యువర్ సన్ డైడ్ యిన్ ఆక్సిడెంట్! హైదరాబాద్ పోలీస్"

## 6

వింటూన్న వాళ్ళు నిశ్చేష్టులయిపోయారు రఘు, గుర్నాధం నిద్రలోకి జారుకున్నారు.

"వారం రోజులు హాయిగా నిద్రపోయాను. ఓ కొటీగ్ రూమ్‌లో చిక్కడపల్లిలో చేరాను నాన్న నా గురించి ఎంక్వైరీకి ఏ క్షణాన్నయినా ఆఫీసుకు రావచ్చుని అదుర్దా భయం! వస్తే - "నాకేం తెలీదు! నేనిచ్చిన టెలిగ్రాంలో జాబ్‌లో జాయినయాననీ - వీలు చూచుకొని సెలవు మీద వస్తాననీ రాసాను -" అని చెప్పాలని రిహార్సల్స్ వేసుకుంటూనే ఉన్నాను

పది రోజులయింది అమ్మ పదే పదే ఏడుస్తున్నట్టు ఎలుస్తున్నట్టు ." సెలవు పెట్టి బయల్దేరాను

ఆత్మహత్య చేసుకున్న నాన్నకి అపరకర్మలు జరుగుతున్నాయి! ఆ రోజుకి అది అయిదో రోజు!

కటుంబ భారాన్ని నెత్తి మీద వేసుకున్నాను

ఈదుతున్నాను! కాని అద్దం ముందు ఒంటిగా నించుంటే . రాత్రివేళ చీకట్లోకి చూస్తుంటే కేకలు! అరుపులు! నాన్నా! నాన్నా!

ఆ టెలిగ్రాం నేనే యిచ్చానన్న రహస్యం క్రమంగా నాలోనే ఉండిపోయింది నేనల్లిన కథే అందరికి మిగిలిపోయింది తంతి శాఖవారి పొరపాట్లలోకి ఈ నేరం నెట్టివేయబడింది

పెళ్ళయింది సిత గర్భవతి అయింది వెయ్యిన్నొక్క దేవుళ్ళకు మొక్కాను. - దేవతలారా! నాకు కొడుకును ప్రసాదించకండి - అని!

నాలో ద్వేషం నా మనస్తత్వాన్ని విపరీతంగా మార్చేసింది నా రాక్షస చర్యలకు నేను సాక్షినే గాని కర్తను కాలేకపోయాను. భయం! మా నాన్న నాకు కొడుకుగా పుడతాడు నన్ను చంపటానికే పుడతాడు!ఇది జన్మ జన్మల వైరం! యుగయుగాల శతృత్వం!వాడిని మానసికంగా చంపేసినంత కాలమే నేను బతికుంటాను. నా బానిసగా ఉంచుకున్నంత కాలమే - డబ్బులిచ్చే రాబోట్‌లా మలచుకుంటేనే -అందుకు చదివే యంత్రంలా మార్చేస్తేనే నాకు భద్రత! అసలు వాడు పుట్టకుండా ఉంటేనే నా భద్రత! సీతకు నన్ను చూస్తే వణుకు! గర్భం ధరించిన దగ్గరనుంచి అది చిత్రవధ అనుభవించింది! తెగేసి చెప్పాను - "నువ్వు కొడుకుని కన్నావా! జాగ్రత్త!"

చెప్పండి! తీర్పివ్వండి! నేను చేసింది హత్యేనా? నేను చంపింది - నన్ను యిరవై రెండేళ్ళు చంపిన నాన్ననా? నే చచ్చిపోయానన్న వార్త విని గుండె పగిలి చనిపోయేటంత ప్రేమగల నాన్ననా"

ఈ మనస్తత్వంతో నేను నా కొడుకుని నా చిన్నారి తండ్రిని నా పసిడి బుగ్గల బాబుని ప్రేమించగలనా? ఈ బుల్లి బుల్లి వేళ్ళు నా వేళ్ళను బిగించుతుంటే అవి అందించే ఆనందాన్ని అందుకోగలనా" ఆ లేత కాళ్ళు నా గుండెల మీద తంతూంటే ఆ పిడికిళ్ళు చప్పుడ గుద్దులు గుద్దితే భయంతో నేను జంతువు కాకుండా ఉండగలనా" -

మాట్లాడుతున్న రామారావు గబాలున లేచి కొండల్రావు కాళ్ళ మీద పడి పిచ్చిగా తల వూపుతూ - "నేను మీలాంటి తండ్రిగా ఉండగలనా?" అంటూ అరుస్తున్నాడు

'రామారావ్! నీ తప్పేంలేదు. .నువ్వు హత్య చేయలేదు పడుకో పడుకో!' అంటూ -

అక్కడే తివాసి మీదే రామారావుని పడుకోబెట్టి జోకొట్టాడు కొండల్రావు వెంటనే రామారావు నిద్రపోయాడు

అతని జేబులోంచి జారి పడిన పర్సుని మురళికి అందించాడు కొండల్రావు

అది అందుకుని పెద్దగా నిట్టూర్చాడుమురళి దాన్ని తెరచి అందులో ఫోటో వేపు ఓ మారు చూసి -

"ఇది రామారావు తండ్రిగారి ఫోటో అయివుండాలి-

దాన్ని చూసి ఆశ్చర్యపోయాడు కొండల్రావు

"వీడు వెంకట్రావుగాడు " అప్రయత్నంగా అన్నాడు

"ఈయన మీకు బాగా తెల్సా?"

కొంతసేపటి వరకూ కొండల్రావు మాట్లాడలేదు -

"వీడు నేనూ మిత్రులమెలా అయామో!" వాడు మితభాషి! నేను డబ్బా! నా చుట్టూ పదిమంది వుంటే వాడెప్పుడూ ఒంటరి. కాలేజిలో వాడికి నేనొకణ్ణే ఫ్రెండ్‌ని. మా చదువులు అయాక మూడుసార్లే కలుసుకున్నాం నేను ఆర్మీలో జాయినయాను. అయితే మా ఉత్తరాల సంబంధం తెగిపోలేదు చిత్రంగా - 'ఉత్తరాలలో వాడు డబ్బా - నేను

# ఇ'వేమన'పద్యాలు




పుట్టలో నె తేనె పుట్టిన రీతిని
గట్టుమీద మణియు గట్టు విధము
కట్టెలోన నగ్ని పుట్టిన విధమున
పెట్టి పుట్టవలయు భువిని వేమ

మితబాషని! ఆత్మహత్య చేసుకొనే ముందు కూడా వాడు నాకు ఉత్తరం రాసాడు .'

'రాకు! రాకు నాన్నా!' అంటూ బుర్ర అటూ యిటూ ఊపుతున్నాడు రామారావు "పడుకో! పడుకో!" అంటూ వెల్లకిలా ఉన్న మనిషిని పక్కకు తిప్పాడు మురళి

"మీరు ఎరిగిన వెంకట్రావు గనుక మీ తీర్పు మార్చుకుంటారన్న మాట "

తల అడ్డంగా ఊపాడు కొండల్రావు

"తీర్పు జడ్జిమెంట్ .! మురళీ! ఎవరి జీవితం మీదయినా తీర్పివ్వటానికి మనమెవరం?-నాదొక్కటే దృష్టి -! మన ముందు నిలబడి విలవిలలాడి పోతున్న మనిషని .. అతడెవరయినా

## బ్లెస్‌డ్ విత్ సన్

-ఎలాంటివాడయినా . బ్రతికించేందుకే చూడాలి! నా మాటవల్ల ఓ మనిషి, బతికే అవకాశం ఏమాత్రం వున్నా - 'నా అంతరంగ దృష్టికి పూర్తిగా విరుద్ధమయిన మాటలయినా అంటాను!తీర్పయినా యిస్తాను!.. ఎవరయినా యివ్వాలనే వాదిస్తాను..."

ముసిలాయన అభిప్రాయం మురళికి నచ్చలేదు భ్రమల్లో ఉంచి ఎవర్నయినా ఎలా రక్షిస్తావ్? సత్యం చెయ్యలేని పని అసత్యం ఎలా చేస్తుంది? అసలు సత్యం, ధర్మం, న్యాయంకి హృదయంతో పని లేదు- అనుకున్నాడు ఆ మాట అనలేదు

కొండల్రావు కొనసాగించాడు.

ఎల్లల పెంపకం మీద వాడికి నాకూ చాలా వాదనలు నడిచాయి పెర్‌ఫెక్షన్ వాడికి ఓ పెద్ద అబ్సెషన్! - ప్రతి దాన్నీ పెర్‌ఫెక్ట్ చెయ్యాలి శిలను శిల్పంగా మార్చాలంటే ఉలితో చెక్కక తప్పదు! దీనిలో జాలి ప్రసక్తి లేదు మనం జీవించాలన్నా మన ఎల్లల్ని జీవించేటట్లు చేయాలన్నా - ఎమోషన్స్‌ని ఖాతరు చెయ్యకూడదు - అనేవాడు వెంకట్రావు. నేను అందుకు భిన్నం ఎగిరే పక్షిని యీదే చేపని ఎవడు పెర్‌ఫెక్ట్ చేస్తాడు? ఎదగనిచ్చితే - ఎగరటమో యీదటమో అదే వస్తుంది లక్ష్యం ఎంతగా గొప్పదయినా హృదయం లేని పద్ధతి దారుణం అనేవాణ్ని నేను!

చనిపోయే ముందు రాసిన ఉత్తరంలో -

ఆత్మహత్యే శేషమని నా లెక్కలు తేల్చాయి ఎర్నింగ్‌మెంబర్ కాబోయే కొడుకు పోయాడనా? ఇంత కాలం నాతో జీవించిన మనిషి పోయాడనా? నాకు తెలటంలేదు చెయ్యాల్సిన పెళ్లిళ్లూ మొయ్యాల్సిన బరువులూ నన్ను భయపెట్టేస్తున్నాయా? - వేదాంతాలు నాకెప్పుడూ సహాయపడలేదు యిప్పుడూ పడటలేదు గుడ్‌బై! -

అంటూ రాసాడు వెంకటరావు -

తండ్రికొడుకుల్లో ఎవరి మీద జాలి పడాలో మురళికి తేలలేదు

పెద్దగా దగ్గుతూ కొండల్రావు లేచి నించున్నాడు - గబగబా వచ్చి ముసలావిడ అతని గుండెల మీద రాసింది మంచినీళ్లు యిచ్చింది

మురళీ! నా ఎల్లలకి నేను స్వేచ్ఛనిచ్చాను ఆడుకునే వయసులో చదువులు మోపడమూ వాళ్ల లేత భుజాలమీద - అని కూడా అనుకున్నాను ఇంకా ఇంకా సంపాదించి వాళ్లకు జీవితం బరువు తగ్గించలేనా - అనుకున్నాను ప్రేమ వాత్సల్యం అంటే అదనే నమ్మాను. అయామ్ స్టిల్ ప్రౌడ్ ఆప్ మి!"

కొండల్రావు టాయిలెట్ వేపు నడిచాడు

అంతటా నిశ్శబ్దం!

మురళి వేపు చూస్తున్న ముసలావిడ అంది -

"లోకాన్ని చూస్తున్న మగాళ్లు వాళ్లు ఎల్లల గూర్చి లక్షల ఆలోచనలు చేస్తారు ఇళ్లలో మగ్గిపోయే ఆడాళ్లం మేం! ఏం చెయ్యగలం? వెంకట్రావుగారు పెట్టిన నిర్బంధాన్ని ఆవిడా ఒప్పుకుంది ఈయన అనే స్వేచ్ఛను నేనూ ఒప్పుకున్నాను అయితే - యిలా బాధపడే రామారావుని చూసినా, నా పిల్లల్ని తలుచుకున్నా - ఆడాళ్లెవరికయినా ఒక్కటే అన్పిస్తుంది కడుపున పుట్టిన బిడ్డ కడుపునిండా తినాలి! కంటినిండా నిద్రపోవాలి అంతే - అందుకే మగాళ్లు ఒక్కళ్లే కర్తలా? ఆ భగవంతుడే కర్తా? - నాకు తెలీదు ఎవరూ కాదనే నాకు తోస్తుంది -"

మురళి సోఫాలో అలాగే కూర్చుండిపోయాడు

మీ పిల్లలు ఎక్కడున్నారమ్మా -?"

ముసిలావిడ గొంతులో దుఃఖమూ అదో విధమైన గర్వమూ -??

"జైల్లో!" అంది.